కర్నూలు | నంద్యాల
ప్రభాత వార్త
20 జూలై 2025 ఆదివారం పేజీలు 4

## బాబు ష్యూరిటి మోసం గ్యారెంటి ప్రతి గ్రామంలో తెలపాలి : మాజీ ఎమ్మెల్యే గంగుల

**ఆళ్లగడ్డ, జూలై 19, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను నేరవేర్చకుండా ప్రజలను నమ్మించి మోసం చేశారని వారి మోసాలను బాబు ష్యూరిటి మోసం గ్యారెంటి కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆళ్లగడ్డ మండలం, మున్సిపాలిటి పరిధిలోని మండల వైఎస్సార్‌సీపీ విస్తృస్థాయి సమావేశంలో భాగంగా బాబు ష్యూరిటి-మోసం గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిన విధానాలను ప్రతి గ్రామంలో వివరించిప్రజలకు తెలియజేయాలని అయా గ్రామాల వైసీపీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల ఎంపీపీ, జడ్పీటిసి, మండల పార్టీ ప్రసిడెంట్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటిసిలు, వైసీపీ వివిధ అనుబందాల సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## కూటమి ప్రభుత్వం తోనే.. సుపరిపాలన సాధ్యం..!

**నందికొట్కూరు, జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తోనే సుపరిపాలన సాధ్యమని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో సర్పంచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరు కావడంతో నాయకులు, గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిని వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల హామీలన్ని అమలు చేసేందుకు సి.ఎం. అహర్నిశలు కృషి చేస్తున్నారని, వృద్దులకు పించన్ల పెంపు,ఉచిత గ్యాస్ సిలెండర్, మెగా డియస్సి, తల్లికి వందనం అమలు చేయడం జరిగిందని, వచ్చే నెల 15నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం, త్వరలో నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందని, దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అంధిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దుక్కుతుందన్నారు. అనంతరం గ్రామంలో స్వర్ణాంధ్ర -స్వచాంధ్ర కార్యక్రమం భాగంగా సర్పంచ్, ఎమ్మెల్యే చెత్తచెదారాన్ని తొలగించి స్తానికులు, అధికారులు స్వచ్చాంధ్రకు పాటు పడుతామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే గ్రామ పంచాయితీ నందు క్లాస్ మిత్రులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం శర్మ, మండల ప్రత్యేక అధికారి, ఈవోఆర్డీ, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెల్లవన్ని..పాలు కాదోయి..!

- పాలకున్న ప్రాధాన్యతను దృష్టిలో.. పెట్టుకుని కల్తీ..!
- నామ మాత్రపు తనిఖీలు
- కల్తీ ఐతే మనిషి ఆరోగ్యం అదోగతే...!





**జిల్లాలో కల్తీ పాల వ్యాపారం జోరుగా సాగుతోంది.. వ్యాపారులు పాలను యాదేచ్ఛగా కల్తీ చేస్తున్నారు. దీంతో కల్తీ పాల వ్యాపార కేంద్రాలు విచ్చల విడిగా కల్తీ పాలు ప్రజలకు అంటగడుతూ సొమ్ము చేసుకోవడమే కాక ప్రజలను అనారోగ్యపాలు చేస్తున్నారు.పాలు కల్తీ ఐతే మనిషి ఆరోగ్యం అదొగతే..! ఇంట్లో పాలకు ఉన్నా ప్రాధాన్యత అంత ఇంత కాదు. ఉదయాన లేచినప్పటి నుండి రాత్రి పడుకొనేవరకు పాలులేనిదే పని జరగదు. కాఫీ, టీ తాగాలన్న చంటి బిడ్డలకు, పెరిగే పిల్లలకు, వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వయస్సుల వారికీ పాలు కావాల్సిందే. పాల ఉత్పత్తులు పెరుగు, మజ్జిగ, వెన్న, నెయ్యి, జున్ను ఇలా ఎన్నోరకాలుగా మనిషికి ఉపయోగ పడుతున్నాయి. పాలు స్వచ్ఛంగా ఉంటేనే ఆ ఉత్పత్తులు మనిషికి బలాన్నిస్తాయి,పాలకున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని పాల వ్యాపారులు పాడిపశువుల నుండి అధికంగా పాల దిగుబడుల కోసం రైతులు రకరకాల దానలు, మందులు, ఇంజక్షన్ లు వాడటంతో ఇక్కడే కాస్త కల్తీ అవుతున్నాయి. కల్తీ ని అరికట్టాల్సిన మున్సిపల్ అధికారులు మామూళ్లు మరిగి మిన్నకుండిపోతున్నారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ, క్వాలిటీ కంట్రోల్ అధికారుల సమన్వయంతో కల్తీని అరికట్టాల్సి ఉంది. నామ మాత్రపు తనిఖీ తో కేసులు పెట్టి చేతులు దులుపు కుంటున్నారు.**

**కర్నూలు ,జులై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** పాలు స్వచ్ఛంగా ఉంటేనే ఆ ఉత్పత్తులు మనిషికి బలాన్నిస్తాయి, మంచి ఆరోగ్యాన్నిస్తాయి. మార్కెట్ లో ఆవు, గేదె, మేక, గొర్రె, ఒంటె, గాడిద రక రకాల పాలు పాడిపరిశ్రమ మనకు లభిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,55,847 పశువులు ఉన్నాయి. వీటిలో 1,61,228 అవులు,గేదెలు మాత్రమే పాలు దిగుబడి ఇస్తున్నాయి దాదాపు 52 లక్షల జనాభా కలిగి ఉన్న జిల్లాలో ప్రతి రోజూ దాదాపు 13 లక్షల లీటర్ల పాలు కావాల్సి వస్తుంది. అయితే కేవలం 5 నుండి 6 లక్షల లీటర్ల పాలు మాత్రమే అవుల గేదెల నుండి పాల ఉత్పత్తి అవుతున్నట్లు పాడి పరిశ్రమ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. మిగిలిన పాలు ఇతర రాష్ట్రాల జిల్లాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం వస్తుంది. దీంతో కల్తీ పాల వ్యాపార కేంద్రాలు విచ్చల విడిగా కల్తీ పాలు ప్రజలకు అంటగడుతూ సొమ్ము చేసుకోవడమే కాక ప్రజలను అనారోగ్యపాలు చేస్తున్నారు.అవే పాలు కల్తీ ఐతే మనిషి ఆరోగ్యం అదొగతే. పాలకున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని పాల వ్యాపారులు కల్తీ కీ పాల్పడుతున్నారు. పాడిపశువుల నుండి అధికంగా పాల దిగుబడుల కోసం రైతులు రకరకాల దానలు, మందులు, ఇంజక్షన్ లు వాడటంతో ఇక్కడే కాస్త కల్తీ అవుతున్నాయి. అలాగే పాల పొదుగును పర్మాంగానైట్ ద్రావణంతో కడగాలి. పాత్రలను క్లోరిన్ ద్రావణం తో సుబ్రంగా ఉంచుకోవాలి. పశువులు ఆరోగ్యంగా ఉన్నాయా లేదా పశు వైద్యులను సంప్రదించాలి. వ్యాపారులు రైతుల నుండి కొనుగోలు చేసి మరింత కల్తీ చేసి విక్రయిస్తున్నారు.పాలలో నీళ్ల కలిపి పల్చన చేస్తున్నారు. ప్రమాదకమైన యూరియా, పర్మాలిన్, డిటర్జన్ట్, అమ్మోనియం సెల్ఫటే, కాస్టిన్ సోడా బెంజోయిక్ ఆమ్లం, హైడ్రోజన్ పెరాక్సైడ్, చెక్కర, మైలమిన్, స్టార్చ్‌పౌడేర్ వంటి విష పదార్థాలను పాలలో కలిపి విషతుల్యం చేస్తున్నారు. దాదాపు 70 నుండి 80 శాతం మేర దేశంలో కల్తీ పాలు అమ్ముతున్నట్లు ఒక సర్వేలో వెల్లడి కావటం గమనార్హం. దేశంలో దాదాపు

• వివరాలు 2లో

## ప్లాస్టిక్ వాడకం నిషేదించడం.. ప్రతి ఒక్కరి భాద్యత- జేసీ

**వెలుగోడు, జూలై19, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం నిషేదించి, ఇతరులను కూడా వాడకుండా చేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని నంద్యాల జూయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ అన్నారు. శనివారం బండిఅత్మకూరు మండల కేంద్రం నిర్వహిస్తున్న స్వచ్ఛ అంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అయన తనికీ చేశారు. ఈసందర్బంగా స్వచ్ఛ అంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను అధికారులు, ప్రజలతో చేయించారు. అయన మాట్లాడుతూ పారిశుద్ద్యం లోపించడం వలన జరిగే నష్టాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలలోకి తీసుకెళ్ళి వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో స్వచ్ఛాంధ్ర రాష్ట్రంలో జిల్లా, జిల్లాలో మండలాన్ని ప్రధమ స్థానం ఉండేటట్లు ప్రతి అధికారి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పద్మావతి, ఎంపీడీఓ రామకృష్ణవేణి, ఏపీఓ వసుధారెడ్డి, అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## క్యూఆర్ కోడ్‌ను అవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని




**కొలిమిగుండ్ల, జూలై 19, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎర్రబోతుల వైసీపీ కార్యాలయంలో శనివారం బాబు ష్యూరిటి మోసం గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో క్యూఆర్ కోడ్‌ను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చేతుల మీదుగా అవిస్కరించారు. ఈసందర్భంగా కాటసాని మాట్లాడుతూ వైసీపీ నాయకులను కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే కూటమి నాయకులను మేం అధికారంలోకి వచ్చిన తరువాత వదలిపెట్టె ప్రసక్తిలేదని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పేరం సత్యనారాయణరెడ్డి, మొలక రాజారెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, నందిపాడు గుర్రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి తదితర గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ యొక్క ధ్యేయం

: టీడీపీ ఇన్చార్జి వీరభద్ర గౌడ



**హోళగుంద జూలై19, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయమని ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు ఈ సందర్భంగా శనివారం హోళగుంద పలు కాలనీలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అధ్యక్షతన చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఇంటింటికి తిరుగుతూ కోటి మీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు ఈ అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ కూటమిపాలనలో అర్హత ప్రమాణికంగా ప్రజాసంక్షేమ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్సి ద్వారా 16,431 పోస్టులు ప్రకటించి డీఎస్సీ పరీక్షలు విజయవంతంగా జరిపించడం ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నాణ్యమైన సన్నబియ్యంలో ఇంటర్ విద్యారులకు కూడా మధ్యాహ్నం భోజన పథకం అందిస్తున్నామని అన్నారు. వైసిపి పాలనలో బడికి వెళ్లే పిల్లలకు ఒకరికే అమ్మ ఒడి పథకం అందిస్తే, కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంత మంది బడికి వెళ్లే పిల్లలున్నాఅ ప్రతి ఒక్క పిల్లలకు తల్లికి వందనం అందించిన ఘనత కోటిని ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హోళగుంద మండల పరిధిలో హున్నూర్ క్యాంపు గ్రామానికి 5.74 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణం పూర్తిచేశామన్నారు చిన్నహ్యాట గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభించామని వారు తెలియజేశారు దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి వెళ్లే ప్రధాన రహదారి కి బిటి రోడ్డు కడ్లెమాగి గ్రామానికి వీటి రోడ్డు వేస్తామని వారు హామీ ఇచ్చారు. డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్ పారిశ్రామికవేత్త రాజా గౌడ్ ,రాజా సిద్ధార్థ గౌడ్, కడప్పా, రైస్ మిల్ మురళీ ద్వారకానాథ్ శేషప్ప, అబ్దుల్ సుబాన్, సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ బడే ఘర్ అబ్దుల్ రెహమాన్ బుడగ జంగాల రామాంజనేయులు లక్ష్మన్న ,జంబాపురం బసప్ప, అయ్యాలప్ప మంజునాథ్ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాలను నిర్మూలనకు.. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

- జిల్లా ప్రత్యేక అధికారి,సినియర్ కలెక్టర్ కాంతిలాల్ దిండే
- స్వర్ణాంధ్ర .. స్వచ్ఛాంధ్రకు హజరైన జిల్లా కలెక్టర్ రంజీత్ భాష




**కోడుమూరు, జులై 19, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ వాడకాల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా ప్రత్యేక అధికారి,సినియర్ కలెక్టర్ కాంతిలాల్ దిండే పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కోడుమూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా జిల్లా ఉన్నతాధికారులు కార్యాలయ ఆవరణంలో మొక్కలను నాటడంతో పాటు ప్లాస్టిక్ వాడకాల నిషేదంపై పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ర్యాలీల్లో స్థానిక కెవిఆర్ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల,నాగార్జున విద్యా నిలయం విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ వాడకాలను నిషేదిద్దాం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కాంతిలాల్ దిండే మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక సమాజంలో ప్లాస్టిక్ వాడకాలు పెరిగిపోవడంతో ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గత ఏడు నెలల పాటు నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాలను మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. వీటిలో బాగంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యాయన్నారు. అంతే గాక ఇదే కార్యక్రమంలోనే నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. ప్లాస్టిక్ నిషేదంపై ముందుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలల్లో ప్లాస్టిక్ వాడకాలను నిషేదించాలని ఆదేశించారు. ప్రజల అలవాట్లల్లో అనేక మార్పులు రావడంతో ఎక్కడ చూసిన ప్లాస్టిక్ వాడకాలు పెరిగి పోయ్యాయని, ఈ వాడకాల వల్ల ప్రజలకు క్యాన్సర్ రోగాలతో పాటు అనేక అంటు వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. అంతే గాక నిత్యం జనసంచారాలు ఉన్న చోట ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో వస్తున్న దుర్వాసనలతో ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతింటున్నాయన్నారు. వ్యర్థ ప్లాస్టిక్ నమూనాలు 300 ఏళ్ల పాటు నశించ కుండా భూమిలోనే ఉండిపోతున్నాయన్నారు. వీటి ప్రభావంతో ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి వచ్చే రసాయనాలతో భూమిలో భూసారాలు దెబ్బతింటున్నాయన్నారు. వీటి ప్రభావంతో ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే ప్లాస్టిక్ నిర్మూలనను పూర్తిగా అంతం చేయాలని, అందుకే ప్లాస్టిక్ వాడకాలపై మండల స్థాయిలోని అధికారులంతా ప్రజలలో అవగాహన కల్పించాలని, వీటి కోసం వారానికోసారి ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రంజీత్ భాష మాట్లాడుతూ మారుతున్న కాలానుగున్నంగా ప్రజలల్లో అలవాట్లు మారి పోయ్యాయన్నారు. నాగరికతలో వస్తున్న మార్పుల వల్ల వాతావర్ణ కాలుష్యం,పరిశుభ్రత లోపించడంతో ప్రజల ఆరోగ్యాలకు రక్షణల్లేకుండా పోతున్నాయన్నారు. గతంలో ప్రజలంతా రాగి,ఇత్తడి, మట్టి లోహాలను వాడుకల్లో ఉండేవన్నారు. నేటి సమాజంలో వచ్చిన మార్పులతో పాత తరానికి పాతర వేశారన్నారు. దీంతో ప్రస్తుత తరంలో పాతవాటికి స్వస్తి చెప్పి ప్లాస్టిక్ వాడకాలను వినియోగంలోకి వచ్చాయన్నారు. వీటి వాడకాల వల్ల వస్తున్న ముప్పును దశల వారిగా నిర్మూలించేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇవో నారసరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్,కర్నూలు ఆర్డీవో సందీప్,కోడుమూరు ఎంపిడివో ఎ.సి రాముడు, తాహశీల్దార్ నాగరాజు,కోడుమూరు పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్,కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి,పట్టణ అధ్యక్షుడు గంగాధర్, విఆర్వోలు ఎల్లప్ప,పరమేశ్,మండల ఇంజనీయర్ గంగ రాజు, పి.ఆర్ డి.ఇ కర్రెన్న,కోడుమూరు కెవిఆర్ ప్రిన్సిపాల్ గోట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు మోసాలను ప్రజాకేత్రంలో నిలదీయండి: మాజీ యం.ఎల్.ఏ శ్రీదేవి

**క్రిష్ణగిరి, జూలై19, ప్రభాతవార్త** చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు చేసిన అబద్ధపు హామీలను ప్రజాకేత్రంలో ప్రజ లు నిలదీయాలని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేయాలన్నారు.శనివారం మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో బాబుగ్యారెంటీ మోసం గ్యారంటీ కార్యక్రమంను ని ర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మా నాయకుడు జగన్‌మెహన్‌రెడ్డి ఇచ్చి న ప్రతిహమీని నెరవేర్చాడన్నారు. చంద్రబాబునాయుడు, లోకేశు,పవన్ కల్యాణ్ కూటమి గా వచ్చి ఎన్నికల్లో అలివికాని హమీలు ఇచ్చి తీరా గద్దెనెక్కాక మెఖం చాటేశారన్నారు.ఇప్పటికైనా వారి కల్లబొల్లి మాటలు నమ్మకూడదన్నారు. ఈ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారిని నీలదీయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి,మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడు,యూత్ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి,గ్రామసర్పంచు సర్వేశ్వరి, బాలమిన్నెల్లా, మహేశ్వరరెడ్డి,బూడిద శేఖర్ మరియు పార్టి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.



## మన ఇంటితోపాటు పరిసరాలు శుబ్రంగా ఉంచండి

: ప్లాస్టిక్ మావన మనుగడకు ముప్పు




**కోవెలకుంట్ల, జూలై 19,ప్రభాతవార్త :** మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుబ్రంగా ఉంచుకుని వ్యాదుల బారీ నుండి మనలను మనమే రక్షించాకుందామని రాష్ట్ర రోడ్డు భవనాలు.పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మూడవ శనివారము స్వచ్ఛఅంద్రా స్వర్ణాంద్రా కార్యక్రమ నిర్వహించి ప్లాస్టిక్,నివారణతో పాటు పరిసరాల పరిశుబ్రపై ప్రజలకు అవగాహణ కల్పిస్తున్నారు. అందులో బాగంగా శనివారము నంద్యాల జిల్లా కోవెలకుంట్లలోఈఓ ప్రకావ్‌నాయుడు సారథ్యములో స్వచ్ఛఅంద్రాస్వర్ణాంద్రా కార్యక్రమ నిర్వహించారు. ఈకార్యక్రమంలో రోడ్డుభవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి పాల్గొన్నారు. ఈసందర్యముగా బారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీను మంత్రి బిసి ప్రారంభించారు. ఈర్యాలీ స్థానిక గాందీసెంటరు నుండి సంతపేట,పాండురంగ స్వామి,ముడిగేడు చౌరస్తా,బస్టాండు మీదుగా స్థానిక గ్రామ పంచాయితీ సర్కిల్ వద్ద మానవహారము చేపట్టారు. ఈసందర్బముగా విద్యార్థులు, ఉద్యోగులు చేత మంత్రి ప్రతిజ్ఞ చేయించారు,అనంతరము అయన మాట్లాడుతూ మనచుట్టు ఉన్న పరిసరాలను మనమయే పరిశుబ్రంగా ఉంచుకోవాలని కోరారు. మన ఇంటితో పాటు మన వీదులను కూడా పరిశుబ్రంగా ఉంచుకోవాలని అలాంటప్పుడే వ్యాదులకు దూరంగఉంటామని చెప్పారు. అనంతరనము పట్టణంలోని సాయి నగరు,వాల్మీకి నగరులో రూ 30లక్షలతో నిర్యిస్తున్న డ్రైనేజి పనులను మంత్రి పరిశీలించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ నాణ్యతగా ప్రమాణానలు పాటించాలని సూచించారు.అలాగే పనులను వేగవంతము చేసి స్వరిత గతిని పూర్తి చేయాలని అదేశించారు.కార్యక్రమంలో ప్రగతిపబ్లిక్ స్కూలు కరస్పాడెంట్ యస్ఎ గఫూర్, శ్రీదరరెడ్డి, సుబ్బారెడ్డి, ఈఓ ప్రకావ్‌నాయుడు, యంపిడిఓ వరప్రసాదరావు,యంఈఓ రాజయ్య, తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి, ఎఈ చెంచయ్య, ఎపియం చంద్రశేఖరు, ఎపిఓ శ్రీకళారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం.. బాధ్యత

: స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు, జూలై 19, ప్రభాతవార్త :** మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని , పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ రోజు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్ డివిజన్ లు, పోలీసు హెడ్ క్వార్టర్స్ , సర్కిల్ పోలీస్ స్టేషనులు , పోలీస్ స్టేషన్లలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు . పోలీసు స్టేషన్ లోపల , ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ స్థాయి అధికారులు , సిఐలు, ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరిబాధ్యత..

**- మండల ప్రత్యేక అధికారి నగేష్**

**పగిడ్యాల, జూలై 19,ప్రభాతవార్త :**



పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం అందరిబాధ్యత అని మండల ప్రత్యేక అధికారి నగేష్ అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయం నుండి మండల విద్యాశాఖాధికార్యాలయం మీదుగా ట్యాంక్ బడి నుండి బస్టాండు ర్యాలీ నిర్వహించారు. బస్టాండులో ప్లాస్టిక్ వస్తువులు వాడరాదు, రోడ్లపై చెత్తా చెదారం వేయరాదు, గ్రామపంచాయతీ వారు ఏర్పాటు చేసిన డస్టుఫిన్‌లో వేయాలనీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నగేష్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యాలను దృష్టిలో వుంచుకుని తమ చుట్టూవున్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వాడరానీ, రోడ్లపై చెత్తా చెదారం వేయరాదన్నారు. గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన డస్టుఫిన్‌లో మాత్రమే వేయాలన్నారు.బస్టాండులో ఉన్న టీస్టాల్స్,కిరాణం షాపులు, కూల్‌డ్రిక్స్ షాపులను సందర్శించి వారికి తగిన సూచనలు మండల ప్రత్యేక అధికారి చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, డిప్యూటీ ఎంపిడిఓ అబ్దుల్ రహిమాన్, ఎపిడి మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్సీకాలనీలో పర్యటించిన మండల ప్రత్యేక అధికారి నగేష్ : స్థానిక ఎస్సీకాలనీలో మండల ప్రత్యేక అధికారి నగేష్ పర్యటించారు. మురుగు కాలువలపై ఉన్న పెద్ద బండరాళ్ళను తొలగించాలనీ యజమానులకు నోటీసులు జారీచేయమని పంచాయతీ కార్యదర్శికి మండల ప్రత్యేక అధికారి ఆదేశాలు జారీ చేశారు. బందరాళ్లను తొలగించిన అనంతరం చెత్తా చెదారం తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలనీ పంచాయతీ కార్యదర్శికి మండల ప్రత్యే క అధికారి నగేష్ ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ రహిమాన్, ఎపిఎం మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారించండి.. పర్యావరణాన్ని కాపాడండి..

**: పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం**

**: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం ఎ రషీద్**

**ఆత్మకూరు , జులై 19, ప్రభాతవార్త :**



పట్టణ ప్రజలు ప్లాస్టిక్ నివారించి పర్యావరణం పై అవగాహన కల్పించుకునే విధంగా ప్రతి ఒక్కరు ముందుండాలని ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం ఎ రషీద్ పేర్కొన్నారు శనివారం పట్టణంలోని మున్సిపల్ సిబ్బంది సచివాలయ ఉద్యోగులతో కలిసి ప్లాస్టిక్ నివారణపై స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ రషీద్ మాట్లాడుతూ. పట్టణంలో ప్లాస్టిక్ వస్తువులను క్యారీ బ్యాగులు వాటర్ బాటిళ్లు వాటిని నిషేధించే విధంగా ప్రజలు అవగాహన కల్పించుకోవాలని తెలిపారు పట్టణంలోని 24 వార్డుల పరిధిలో డ్రైనేజీ కాలువలు సిసి రోడ్లు మంచినీటి వసతులు స్వచ్ఛందంగా పరిసరాలను శుభ్రంగా చేసుకోవాలన్నారు. మున్సిపల్ ఉద్యోగులు ఓబులేసు మెక్మో టిఎంసి వెంకటేశ్వర్లు మేనేజరు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవన్నీ..పాలు కాదోయి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రెండు లక్షల గ్రామాల నుండి పాల సేకరణ జరుగుతుంది. కర్నూలు జిల్లాలో వందల పల్లెల నుండి పాల సేకరణ అనుదినము సేకరిస్తున్నారు. ఈ పాలతో ప్రభుత్వ అదీనంలోని విజయ డైరీ ఫార్మ్ అన్ని పరీక్షలు చేసి ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. అలాగే ప్రైవేట్ సంస్థలు కూడా పెద్ద ఎత్తున పాల వ్యాపారం చేస్తున్నాయి. ఎక్కువ రోజులు నిలువ ఉండేందుకు కొన్ని రకాల కెమికల్స్ కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పాలవ్యాపారులకల్తీ... తనికీలు నిల్ వ్యాపారులు కల్తీ పాలు విక్రయిస్తున్నప్పటికి తనికీలు కరవయ్యాయి.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యదేచ్చగా కల్తీ దందా సాగుతుంది. కల్తీలతో కోట్లకు పడగలేత్తుతున్నారు. కర్నూలు, ఆదోని నంద్యాల, ఎమ్మిగనూరు తదితర మున్సిపల్ నగర, పట్టణాల్లో కల్తీ వ్యాపారం జరుగుతుంది. కల్తీని అరికట్టాల్సిన మున్సిపల్ అధికారులు మామూళ్లు మరిగి మిన్నకుండిపోతున్నారు. మున్సిపల్ ఆరోగ్య శాఖ, క్వాలిటీ కంట్రోల్ అధికారుల సమన్వయంతో కల్తీని అరికట్టాల్సి ఉంది. నామ మాత్రపు తనిఖీ తో కేసులు పెట్టి చేతులు దులుపు కుంటున్నారు. ఇప్పటికైనా కల్తీ కేటుగాళ్లపై దాడులు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.కల్తీలను గుర్తించే లాక్టోమీటర్ వంటి పరికరాల పట్ల అవగాహనా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య పర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పచ్చదనాన్ని కాపాడుకున్నప్పుడే మానవాళి మనుగడ సాధ్యం

**కర్నూలు విద్య, జూలై 19, ప్రభాతవార్తః**



పచ్చదనాన్ని కాపాడి పెంపొందించినప్పుడే పుడమిపై మానవాళి మనుగడ సాధ్యమని రాయలసీమ యూనివర్శిటీ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు పేర్కొన్నారు. స్వరా ్ణంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా రాయలసీమ విశ్వవిద్యాలయంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణాం ధ్ర స్వచ్ఛాంధ్ర దివస్‌గా పాటించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వర్శిటి ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయంతో వర్శిటి పాత లైబ్రరీ ఎదురుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వర్శిటి అధికారులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషిచేయాలని రిజిస్ట్రార్ డాక్టర్ విజయ్‌కుమార్ నాయుడు పిలుపునిచ్చారు. కార్య క్రమంలో వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సివి కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.పి నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్లు డా.కె వెంకటరత్నం, శివ ప్రసాద్‌రెడ్డితో పాటు వివిధ విభాగాల ఆచార్యులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టీబీ పట్ల అప్రమత్తంగా ఉండాలి- డాక్టర్ శారదభాయి

**- జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఫ్యాక్టరీ వర్కర్స్, కాలనీవాసులకు టీబీ స్క్రీనింగ్ పరీక్షలు**

**గడివేముల, జూలై19, ప్రభాతవార్త;**



ప్రజలు టీబీ పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శారదభాయి సూచించారు. ఈ మేరకు శనివారం మండలంలోని బిలకల గూడూరు గ్రామంలోని జేఎస్‌డబ్ల్యూ ఫ్యాక్టరీ వర్కర్స్ కాలనీ వాసులకు అదనపు వైద్యాధికారి డా.శారదాభాయి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఫ్యాక్టరీ వర్కర్స్‌కు టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి టీబీపై అవగాహన కల్పించారు. డా.శారదాభాయి మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా టీబీ మందులు, చికిత్స అందిస్తున్నామన్నారు. చికిత్స చేయించుకున్న ప్రతి ముగ్గురిలో ఒకరికి క్షయ వ్యాధి బలికొంటుందన్నారు. వంద రోజుల టీబీ క్యాంపియన్‌లో అధిక రిస్క్ ఉన్న వారిని గుర్తించి అవగాహన కల్పించామన్నారు. 2030 సంవత్సరం నాటికి భారతదేశంలో టీబీ వ్యాధిని నిర్మూలిం చడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇది గాలి ద్వారా రోగగ్రస్తులు తుమ్మి నప్పుడు, దగ్గినప్పుడు వ్యాపిస్తుందని, భారతదేశంలో కాలుష్యం ఎక్కువగా ఉండడం వల్ల వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ముందస్తుగా వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే మరణాలను అరికట్టవచ్చన్నారు. జేఎస్‌డబ్ల్యూ డాక్టర్ శరత్ విజయలక్ష్మి, డాక్టర్లు తేజస్విని, వసంత్‌కుమార్, కిరణ్, డీపీపీఎం నాగార్జున, టీబీ సూపర్‌వైజర్ శివుడు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**దేవనకొండ, జూలై19, ప్రభాతవార్త;**



రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ బత్తిన ఉచ్చీరప్ప పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని కె.వెంకటాపురం, బుర్రకుంట గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయడం టీడీపీ ప్రభుత్వానికే సాధ్యమని చెప్పారు. యేడాది పాలనలో చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మండల నాయకులు రామారావు నాయుడు, రాజశేఖర్‌గౌడ్, మల్లికార్జునగౌడ్, దేవేంద్ర, తిమ్మయ్య, సూరన్న పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది

**- టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున**

**దేవనకొండ, జూలై19, ప్రభాతవార్త;**



టీడీపీ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో మమేకమై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, క్లస్టర్ ఇన్‌చార్జిలు బండిగింజల రంగన్న, వెంకటస్వామిగౌడ్‌లు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని తెర్నెకల్ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.వారు మాట్లాడుతూ ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తా రన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.టీడీపీ నాయకులు చిన్నవెంకప్ప, పరమాల నాగేష్, చిన్న రాముడు, కోలంట్ల తిమ్మప్ప, చిన్న వెంకటరాముడు, చింతా మధుసూదన్, శ్రీరాములు, భాస్కర్, ఐటీడీపీ రామాంజనేయులు, మురళి పాల్గొన్నారు.

# ప్లాస్టిర్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- జంతుశాస్త్ర అధ్యాపకులు డా.రంగనాథం**

**ఆదోనిలీగల్, జూలై19, ప్రభాతవార్త;**



ప్లాస్టిర్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జంతుశాస్త్ర అధ్యాపకులు డా.రంగనాథం పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్లాస్టిర్‌రహిత సమాజం అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.రంగనాథం మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మానవ సమాజానికి ఎంతో ప్రమాదకరమన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు ప్రజలకు తెలియజేయాలన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు భరత్‌షా, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్ విక్లీఫ్, వెంకటరామిరెడ్డి, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమయానికి కంటే ముందుగానే సీమకు హంద్రి జలాలు

**క్రిష్ణగిరి,జూలై19,ప్రభాతవార్త :**



సమయాని కంటే ముందుగానే రాయలసీమ వరప్రదాయిని హంద్రినీవా జలాలను విడుదలచేసినట్లు టి.డి.పి నాయకులు పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యస్.కె నబిసాహెబ్, మండల టి.డి.పి అధ్యక్షుడు కటారుకొండ మర్రిశ్రీరాములు, ప్రధాన కార్యదర్శి గురుస్వామి తెలుగుయువత అధ్యక్షులు రఫీసాహెబ్ అన్నారు.శనివారం మండల పరిదిలోని తొగర్చేడు సమీపంలోని 4వ లిఫ్టు నుంచి హంద్రినీవా ఈఈ వరప్రసాదు,డి.ఇ చెన్నయ్యలతో కలిసి నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రినీవా కాలువ నీటి పారుదల మొదలు అయినప్పటి నుంచి 8వ నెలలోనే నీటిని కాలువకు విడుదల చేసేవా రన్నారు.ఈ సంవత్సరం వర్షాలు సమృద్దిగా పడుచుండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కె.యి శ్యాంకుమార్ చొరవతో రాయలసీమలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతుల కష్టాలు తీర్చుటకు హంద్రినీవా నుంచి ముందుగానే నీ టిని విడుదల చేసినట్లు తెలిపారు.తెలుగుదేశం పార్టి ప్రజల సంక్షేమం కొరకే పనిచేస్తుంద ని పెర్కొన్నారు.మండల ఉపాధ్యాక్షులు రామకృష్ణాపురం దామెదర్ నా యుడు, తొగర్చేడు సర్పంచు రేణుక, శివరాముడు, రామకృష్ణాపురం రామాంజినేయులు పాల్గొన్నారు.

# పాఠశాలల సమీప ప్రాంతాల్లో నిషేధిత వస్తువులు విక్రయించరాదు

**- టూటౌన్ సీఐ ఎన్.రాజశేఖర్‌రెడ్డి**

**ఆదోనిలీగల్, జూలై19, ప్రభాతవార్త;**



పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల సమీప ప్రాంతాల్లో ఉన్న దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత వస్తువులు విక్రయించినట్లయితే సంబంధిత దుకాణాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సీఐ ఎన్.రాజ శేఖర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలను ఆయన సందర్శించి దగ్గరలో ఉన్న దుకాణాలను గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు ఏవైనా ఉన్ననయా లేదా అన్న విషయలపై తనిఖీ చేశారు. విద్యార్థులకు హానీ కలిగించే ప్రమాదకరమైన వస్తువులను విక్రయించకూడదని దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. బీడీలు, సిగరెట్లు ఇతర వస్తువులు కూడా అమ్మకూడదన్నారు. ఒకవేళ విద్యార్థులకు ఆరోగ్యాలకు హానీ కలిగించే ప్రమాదకరమైన వస్తువులు విక్రయించినట్లయితే కాక్టో యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. సంబంధిత పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణదారులు ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# రైతులందరికి ఎరువులు అందుబాటులో

**పాములపాడు రూరల్, జూలై 19, ప్రభాతవార్తః**



పాములపాడు మండలంలోని వివిధగ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా సొసైటిల ద్వారా ఎరువులను అందుబాటులో ఉంచుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 298.49 మెట్రిక్ టన్నుల యూరియా, 42.12 మెట్రిక్ టన్నుల డిఏపీ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. రైతులు సొసైటిల ద్వారా ఆర్బీకే కేంద్రాల ద్వారా కొనుగోలు చేసుకోవ చ్చని రైతులు తెలిపారు.డీలర్లు ఎమ్మార్పి ధరలకంటే ఎక్కువ విక్రయిస్తే రైతులు ఫిర్యాదు చేయాలన్నారు.

# మతోన్మాద రాజకీయాల నుంచి దేశాన్ని పరక్షించుకోవాలి

**- సీపీఎం జిల్లా నాయకులు పి.ఎస్.రాధాకృష్ణ**

**ఆలూరు, జూలై19, ప్రభాతవార్త;**



మతోన్మాద రాజకీయాల నుంచి దేశాన్ని పరక్షించుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు పి.ఎస్.రాధాకృష్ణ, ఎం.డి.అంజిబాబు తెలిపారు. శనివారం ఆలూరులోని జ్యోతిబసు భవన్‌లో సీపీఎం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులను సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకి మతోన్మాద శక్తులు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. లౌకితత్వంపై దాడి చేస్తున్నాయని ఆరోపించారు. సామాన్య ప్రజల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను విభజించి పాలించు అనే విధంగా చీలికలు తెచ్చి హిందూ, ముస్లీంల మధ్య గొడవలు సృష్టిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు దోచి పెట్టేవిధంగా వ్యవహరిస్తోందన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రజలను చైతన్యపరిచి పోరాటాలు చేయాలన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి, కృష్ణ, వెంకటేశ్వర్లు, ప్రాంతీయ కమిటీ సభ్యులు షాకీర్, మైన, రత్నమ్మ, షేకున్‌బి, బి.విఠల్, ధనుంజయ, నాగరాజు, వీరేష్ పాల్గొన్నారు.

# అక్రమంగా వేసిన ఒడ్డును తొలగించాలి

**ఆదోని రూరల్ , జూలై19 , ప్రభాతవార్త :**



మండలంలోని చిన్న హరివాణం గ్రామంలో వెంకట్ రెడ్డి అను వ్యక్తి అక్రమంగా ఒడ్డును తక్షణమే తొలగించాలని సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏపీ కౌల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, రైతు సంఘము మండల కార్యదర్శి ఎల్లప్ప,బీకేఎంయు మండల అధ్యక్షుడు కొత్తూరు గంగన్న, చిన్న హరివాణం గ్రామ రైతులు చిన్న ఉచ్చప్ప,నాగేష్, సిరుగుప్ప హనుమంతు, వందవాలు చిన్న నరసప్ప,పెద్ద పేర్ల సాబ్, ఉరుకుందు, తాతయ్య, హనుమంతు,మల్లయ్య తదితరులు పాల్గొని ఆదివారం సబ్ కలెక్టర్, తాసిల్దార్ లకు వినతిపత్రం అందజేసినారు. సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏపీ కౌల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణలతో పాటు చిన్న హరివాణం గ్రామ రైతులు మాట్లాడుతూ సుదీర్ఘ 70 ఏళ్ల నుండి వెళ్లే నీళ్లను ఒడ్డువేసి ఎక్కడికి అక్కడ నీళ్లు నిలిచిపోయే విధంగా చేసిన వెంకటరెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 200 ఎకరాల నుంచి వర్షపు నీరు, గ్రామం నుంచి డ్రైనేజీ నీళ్లు వర్షపు నీళ్ళు, పిల్ల కాలువ నుంచి వచ్చే నీళ్ళు వెళ్లే దారిని ఒడ్డు వేసి అడ్డగించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఒడ్డు వేయడంతో నీళ్ల ఎక్కడికక్కడ నిలిచిపోయి గ్రామంలోకి నీళ్ల రావడం జరుగుతుందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఒడ్డును తొలగించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో, కరెంటు ఈరన్న, శేఖర్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలి

**ఆళ్లగడ్డ, జూలై 19, ప్రభాతవార్తః**



ప్లాస్టిక్ వినియోగంతో ఎన్నో అనర్థాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరుప్లాస్టిక్ వాడకం నిషేదించాలని ఆళ్లగడ్డ సామాజిక ఆరోగ్యకేంద్ర సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించిందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల చాల దుష్పరిణామాలు ఉన్నాయని ప్లాస్టిక్‌ను మనమందరం నిషేధించాలని రోగులకు, సిబ్బందికి అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చేస్తాం

**ఆదోని రూరల్ జూలై 19 ప్రభాతవార్త:**



ఆదోని నియోజకవర్గం లో రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని మాదిరే సహకార సంగం చైర్మన్ దామోదర్ చౌదరి మదిరే సొసైటీ డైరెక్టర్ మాగద్దుమ్ భాష అన్నారు. నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు మదిర గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూరియా సంచులు పంపిణీ చేయడం జరిగింది. ప్రతిపక్షాలు కూటమి ప్రభుత్వంపై అపోహలు సృష్టిస్తున్నారని అపోహలను నమ్మొద్దని మదిర సొసైటీ డైరెక్టర్ మగ్దుంభాషా తెలిపారు. ఆదోని నియోజకవర్గం లోని ఉండే రైతులకు యూరియా సంచులు కావాలంటే మదిరే సొసైటీ కమిటీని సంప్రదిస్తే అధికారుల ద్వారా రైతులకు యూరియాను అందిస్తామని తెలిపారు. మదిర గ్రామానికి చెందిన రైతులు, మదిర గ్రామ టిడిపి నాయకులు వీరేష్ పాల్గొన్నారు.

# బెల్డోన టిడిపిలో వర్గ విభేదాలు లేవు

**: ఐకమత్యంతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం : మీనాక్షి నాయుడు**

**చిప్పగిరి, జులై, 19, ప్రభాతవార్త :** బెల్డోన టిడిపిలో వర్గ విభేదాలు లేవు అందరూ కలిసి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు, కర్నూలు పరిశీలకులు ఏరూరు మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. శనివారం గ్రామ సర్పంచ్ కరివేముల సావిత్రి, కోనంకి వెంకటేశులు, మాజీ మండల కన్వీనర్, మాజీ సర్పంచ్ భీమ లింగప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు, కర్నూల్ పరిశీలకులు, ఏరూరు మీనాక్షి నాయుడు హాజరై ప్రతి ఇంటింటికి తిరిగి అర్హులైన వారికి పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఆగస్టు నెలలో ప్రవేశపెట్టే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వంటి వాటిని ప్రతి ఇంటింటికి తిరిగి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు వల్ల శ్రీనివాస్ యాదవ్, ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ పార్లమెంటు సభ్యులు బస్తిపాడు నాగరాజు, ఆలూరు పరిశీలకులు, రాష్ట్ర ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ఆదేశాల మేరకు చిప్పగిరి మండలంలో సుపరిపాలన తొలి అడుగు ప్రతి గ్రామంలో అందరి టిడిపి నాయకులతో కలిసి కార్యకర్తలతో కలిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్లు కొండా పురుషోత్తం, సుశీలమ్మ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, కోనంకి సతీష్, నీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, మిరపకాయల చంద్ర, బెల్డన్న గోవిందు, జనార్ధన్ స్వామి, బోగేష్ స్వామి, తో పాటు పాల్గొన్నారు.

# మండల సమస్యల పరిష్కారం కానప్పుడు సర్వసభ సమావేశాలు ఎందుకు ?

**: సమయానికి అధికారం రాకపోవడంతో ఆలస్యంగా ప్రారంభమైన సర్వసభ్య సమావేశం**



**హోళగుంద, జులై 19, ప్రభాతవార్త :**మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తంబాకు నూర్జహాన్ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి కొంతమంది అధికారులు ఆలస్యంగా రావడంతో సర్వసభ సమావేశం 12.20 కి ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాలు సమస్యలు పరిష్కారం కానప్పుడు ఎందుకు పెట్టాలని అధికారులకు ప్రశ్నించారు ముఖ్యంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 60 మంది ఉపాధ్యాయులకు గాను కేవలం 24 మంది ఉపాధ్యాయులు ఉన్నారని దాదాపుగా 2000 మంది విద్యార్థులు ఉన్నారని ఈ సమస్యను ఎవరు కూడా పట్టించుకోవడంలేదని అధికారులకు ఎంపీటీసీ మల్లికార్జున కెంచప్ప ప్రశ్నించారు మండల కేంద్రమైన హోళగుంద తో పాటు కొన్ని గ్రామాల్లో వర్షాకాలంలో కూడా తాగునీరు సమస్య విపరీతంగా పెరిగిపోయిందని పట్టించుకునే నాథుడే కరువయ్యారని వారన్నారు హోళగుందలోని కొన్ని వార్డులలో 10 రోజులకు ఒకసారి నీళ్ల రావడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వారు తెలిపారు అలాగే కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల సీట్లు పెంచాలని అధికారులకు కోరిన ఎవరు కూడా దీనిపై స్పందించిన అధికారులు లేరన్నారు సర్వసభ సమావేశానికి మండల అధికారులు రావాలి అయితే వాళ్ల కింది స్థాయి అధికారులకు పంపడంతో ఆ అధికారులపై ఎంపిటిసిలు సర్పంచులు మండిపడ్డారు ముఖ్యంగా మండల ప్రజలకు ప్రధాన రహదారేనా దానాపురం హోళగుంద రోడ్డు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని అధికారులను ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు రోడ్డు వస్తలేక మండల ప్రజలు గర్భిణీలు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై జిల్లా అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించి త్వరగతిన రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలలిత జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ ఎంపీపీ తనయుడు ఈసా ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# 34 సంవత్సరాలు అనుభవం ఉన్నవారేడ్యూటీ రోస్టర్ వేస్తారు

**కర్నూల్ హాస్పిటల్ , జూలై 19, ప్రభాతవార్త :** ఈరోజుడ్యూటి రోస్టర్ లో అవకతవకలు అన్న వార్తను నర్సింగ్ సుపరిండెంట్, మరియు నర్సింగ్ సిబ్బంది తీవ్రంగా విండిస్తున్నాము. 2417 మందిరోగులకు, సహృదయంతో సేవలందిస్తు మరియు కరోనా కష్టకాలం నుండి కుడా అందరికి సేవలందిస్తున్నా మా పై ఇలాంటి నిందలు వెయ్యడం బాధకరం. ఆపరేషన్ థియేటర్లు : ఇన్ చార్జీలుగా వున్న రేగ్యులర్ స్టాఫ్ నర్సెస్‌ఆపరేషన్ థియేటర్ సాఫీగా జరగడనికి వారిని నైటి డ్యూటీ నుండి మినహాయింపు అధికారులు ఇవ్వడం జరిగింది .ఖి సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలర ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సస్‌ఖి గా పనిచేస్తున్నా నర్సులు డ్యూటీ రోస్టర్ వేయడంలేదు నర్సింగ్ సూపరిండేండా డ్యూటి రోస్టర్ వాస్తున్నారు. ఇందు లో ఎలాంటి అవకతవకలు లేవు నర్సింగ్ సూపిరి చింత వికలాంగుల నర్సులుమరియు క్యాన్సర్ ఖాదితులైన నర్సులను ఏ రోజుకుడ కష్ట మైనవార్డులు వెయ్యలేదు. వాళ్ళను వారు కోరుకున్నిట్టు గాని తక్కువ పని వున్నీ ఓపిఆకు మాత్రమే వెయ్యడం జరలసతుంది డీఎంఈనిబంధనల ప్రకారం నర్సింగ్ నిచ్చిందిని అన్ని వార్డులన డ్యూటి రోస్టర్ రోటేషన్ వేయడంజరుగుతుంది ఇందులతో ఎలుంటే సందేహం లేదు మరియు నవ్సింగ్ సూపెరింటెండెంట్ ఆఫీసులో 34 సంవత్సరాలు అనుభవం కలిగిన సీనియర్ హేండ్సర్సన్ మంత్రమే నియమించడం జరిగింది. నాయకులమని చెప్పుకుంటున్ని ఆ కొందరు నర్సలు ఆసుపత్రిలర సేవలందించ కుండ బయవ్యాక్తుల సహకారంతో నర్సింగ్ వ్యవస్థని తప్పుత్రోవ పట్టిస్తున్నారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనినర్సింగ్ : సుపరింటెండెంట్ కోరారు ఈ కార్యక్రమంలో హెడ్ నర్సులు పి లీలా రాణి బి శ్యామల ఎం.వి రమణమ్మ ఉమామహేశ్వరి మరియు స్టాఫ్ నర్సులు బియ్యం శాంతి లత జి శాంతమ్మ ఎం సత్యవతమ్మ బి సుశీల ఎం సుశీల ఎం లిల్లమ్మ డి మంజుల దేవి పాల్గొన్నారు.

# గంగవరం కాలువకు సాగునీరు విడుదల..!

**పెద్దకడబూరు , జూలై 19, ప్రభాతవార్త :** ఎల్ఎల్సీ కాలువ నుండి గంగవరం కాలువకు శనివారం ఇరిగేషన్ అధికారులు విద్యాసాగర్ పాండురంగయ్య పరమేష్ సాగునీటి సంఘం అధ్యక్షులు సత్య గౌడ్ టిడిపి సీనియర్ నాయకులు కంపాడు మునెప్ప లు కాలువ దగ్గర ప్రత్యేక పూజలు చేసి జల హారతి ఇచ్చారు అనంతరం గేట్లను తెరిచి సాగునీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలువ ద్వారా హెచ్ మురవని కంబదహాల్ జాలవాడి దొడ్డి మేకల బాపురం గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని సాగునీటిని రైతులు అవసరాలు కనుగుణంగా వాడుకోవాలని అనవసరంగా నీటిని వృధా చేయకూడదన్నారు చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందేలా అందరూ సహకరించాలన్నారు కాలువకు గండి కొట్టి నీటిని అక్రమంగా వాడుకుంటే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో లస్కర్లు వర్క్ ఇన్స్పెక్టర్ లు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి బస్సులను పెంచాలి..

**ఆత్మకూరు, జులై 19, ప్రభాతవార్త:** పట్టణానికి సుదూర గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యను అభ్యసించడానికి వస్తున్నటువంటి విద్యార్థులకు విద్యార్థి బస్సులను పెంచాలని ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ ఆత్మకూర్ అధ్యక్షులు సాయి అన్నారు శనివారం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ డిపో సిఐ కోటయ్య నాయక్ కు సమస్యలతో కూడినటువంటి వినతిపత్రం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో మారుమూల ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడానికి వస్తున్నటువంటి విద్యార్థులకు సరైన సమయంలో విద్యార్థి బస్సులను నడపాలని అన్నారు. విద్యార్థి బస్సులు సూపర్ లగ్జరీ బస్సులు వేయడంతో ఇరుకుగా ఉండి ఇబ్బందులు పడే పరిస్థితులు విద్యార్థులు పడుతున్నారని తెలిపారు. డిపో సిఐ స్పందించి విద్యార్థులకు సమస్యలు లేకుండా చేస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగదీష్ వేణు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యంలో అహిర్ రేంజిమెంట్ ఏర్పాటు చేయాలి.



**ఆత్మకూరు, జులై 19, ప్రభాతవార్త:** భారత సైన్యంలో అహిర్ రేంజిమెంట్ (యాదవ రేంజిమెంట్) ఏర్పాటు చేయాలనిఅఖిల భారత యాదవ మహాసభ రాయలసీమ జోన్ కన్వీనర్ శేషుపణి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెజాంగ్ లా రాజ్ కలశ యాత్ర ఆత్మకూరు చేరుకుంది . పట్టణంలోని నంద్యాల టర్నింగ్ వద్ద అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు శివరామకృష్ణ యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ నియోజకవర్గ కన్వీనర్ బాలస్వామి యాదవ్ యాదవ్ ల ఆధ్వర్యంలో కలశ యాత్ర కు ఘన స్వాగతం పలికారు పట్టణంలోని గొల్లపేట , గాంధీ పార్క్, గౌడ్ సెంటర్, వెంకటేశ్వర కల్యాణ మండలం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహ్నిచారు. ఈ సందర్భంగా యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్ మాట్లాడుతూ భారత సైన్యంలో అహిర్ రేంజిమెంట్ (యాదవ రేంజిమెంట్) ఏర్పాటు చేయాలని , రెజంగుల అనే ప్రాంతం నుండి వీర సైనికుల రక్తంతో తడిచిన మట్టిని కలశంగా ఏర్పాటుచేసి దేశమంతటా ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాలలో లక్ష కిలోమీటర్లు పవిత్ర కలశ యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. 1962లో భారతదేశంలోని లడక్ లో జరిగిన రేజన్ లా పాస్ వద్ద మన సైన్యం చైనాతో పోరాడిందని, కుమవున్ రెజిమెంట్ లో 120 మంది యాదవ సైనికులు చైనా సైనికులతో పోరాడి 1310 మంది చైనా సైనికులను హతమార్చారన్నారు. 114 మంది ధైర్యవంతులైన అహీర్ యాదవులు భారతమాత రక్షణలో అమరులయ్యారన్నారు. వీరి జ్ఞాపకార్థం రెజంగ్ లా రాజ్ కలశ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నాయకులు చింతల మోహన్ రావు యాదవ్, రాయలసీమ కన్వీనర్ శేషుపణియాదవ్, రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్, జిల్లా కన్వీనర్ శివ కృష్ణ యాదవ్,నియోజకవర్గం నాయకులు బాలస్వామి యాదవ్ , ప్రచార కార్యదర్శి రమణ యాదవ్,సిద్దపల్లె శ్రీరాములు యాదవ్ , సుంకన్న, శ్రీపతిరావు పేట మధు యాదవ్, వడ్లరామాపురం బుర్ర గోవింద్, కురుకుంద నాగన్న యాదవ్, కరివేన నారాయణ యాదవ్, లక్ష్మన్న, ఓబులేసు, స్వామి యాదవ్, చిన్న గుమ్మడాపురం రాజేష్, పెద్ద గుమ్మడాపురం నాగశేషులు, సింగరాజుపల్లె రవి శంకర్ యాదవ్, ఎర్రమటం సుబ్బారాయుడు, కొత్త పల్లె సర్పంచ్ మోహన్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యాదవులు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన

**పాములపాడు రూరల్, జూలై 19, ప్రభాతవార్తః**

ఫాములపాడు మండల కేంద్రంలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛదివ్‌లో భాగంగా ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు, షాపుల యజమానులకు అవగాహన కల్పించారు.మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు ఎంపీడిఓ చంద్రశేఖర్ సూచనలు చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పేపర్‌లను, సంచులను, బ్యాగులను వినియోగించుకోవాలన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాన్ని, వాతావరణ కాలుష్యాన్ని వివరించారు. అనంతరం అంకితభావంతో పనిచేసిన పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈవో ఆర్డీ సులోచన, పంచాయితీ కార్యదర్శి క్రాంతి, నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞలకే పరిమితం.. ఆచరణ మాత్రం శూన్యం..!

– ఎంఈఓ కార్యాలయ ప్రాంగణంలో కానరాని స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్




**నంద్యాల టెక్కె, 19 జూలై, ప్రభాతవార్త :** నంద్యాల మండల విద్యాశాఖాధికారి కార్యాలయ ప్రాంగణంలో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం మాత్రం ప్రతిజ్ఞలకే పరిమితం కాగా ఆచరణ మాత్రం కార్యాలయ ప్రాంగణంలో మచ్చుకైనా కానరావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈకార్యక్రమం ప్రతినెల 3వ శనివారం ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. కాని నంద్యాల మండల విద్యాశాఖాధికారి కార్యాలయ ప్రాంగణంలో మాత్రం అందరికి కనపడేలా కార్యాలయం ఎదుట ఉన్న ప్రాంగణాన్ని మాత్రం శుభ్రంగా ఉంచుకుని కార్యాలయ ప్రక్కన, వెనుక భాగం ఉన్న ప్రాంతంలో చెట్లు, పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించకుండా అలాగే ఉంచారు. ఇక సిబ్బంది కోసం, గ్రామాల నుండి పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల అపరిశుభ్రంగా ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కేవలం ప్రచారం కోసం మాత్రం అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలుకుతూ తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

## తంగరడోనలో టెంకాయల వేలం రూ.2.70 లక్షలు

**ఆస్పరి, జూలై 19, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తంగరడోనలో వెలసిన శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాముల వారి దశమి ఉత్సవాల సంధర్భంగా నిర్వహించిన టెంకాయల వేలం పాటలో రూ. 2లక్షల 70 వేలకు ఆదోనికి చెందిన రాంబాబు దక్కించుకున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి, గ్రామ పెద్దలు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ఆగష్టు 3, 4, తేదీలలో జరిగే ఉత్సవాలకు వేలం పాట నిర్వహించడం జరిగిందని ఇందులో అయిదు మంది పాల్గొనగా రాంబాబు దక్కించుకున్నారని నిర్వాహకులు తెలిపారు. గత ఏడాది కంటే ఈ సారి రూ.1లక్ష 9వేలు ఆదాయం పెరిగిందని వారు తెలిపారు. సీతారామిరెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు వెంకన్న, పులికొండ, మాబు, రంగన్న, కృష్ణమూర్తి, వెంకటేష్, దస్తగిరి, శివన్న, రంగముని, రాముడు, నల్లారెడ్డి, వెంకటరామిరెడ్డి, మల్లేషప్ప, రాముడు, నల్లన్న, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

## 25న హాలో విద్యార్థి ఛలో విజయవాడ

**నందికొట్కూరు, జూలై 19, ప్రభాతవార్త:**



విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని కోరుతు ఈ నెల 25న హాలో విద్యార్థి ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు నవీన్‌కుమార్, జిల్లా కార్యదర్శి పి.మద్రిస్వామి పిలుపునిచ్చారు. శనివారం స్తానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో మహాధర్నా కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి అయిందని కానీ విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, రాఆష్ట్రంలో పాఠశాలల వీలీనప్రక్రియ వలన వేలాది పాఠశాలలు మూతపడ్డాయని వారు తెలిపారు. అన్ని సమస్యల పరిష్కారానికై 25న విజయవాడలో ధర్నా చౌక్‌లో జరగబోయే మహా ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్షులు జబీవుల్లా, డివిజన్ సహాయ కార్యదర్శిలు అరవింద్‌గౌడ్, అబ్రార్, గంగాధర్, మహేంద్ర, సంతోష్, మస్తాన్‌రాజు, కాజా పాల్గొన్నారు.

## తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– ఎస్సై జగన్‌మోహన్

**వెలుగోడు, జూలై19, ప్రభాతవార్త :**



ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ గ్రామాని కూడా పరిశుభ్రంగా ఉంటేటట్లు చూడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిదేనని ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. శనివారం స్వచ్ఛ అంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను అయన సిబ్బంది కలిసి శుభ్రం చేశారు. అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉదయాన్నే ఎంత శుభ్రంగా తయారవుతామో ఇదే విధంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ఎలాంటి క్రిమికీటలు దరిచేరకుండా అరోగ్యవంతంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరు తమ దిన చర్యలో పరిసరాలను శుభ్రంగా చేసుకోవడం భాగం చేసుకోవాలన్నారు. వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాని నివారించి - స్వచ్ఛాంధ్రకు బాటలువేద్దాం-సర్పంచ్ జయపాల్

**వెలుగోడు, జూలై19, ప్రభాతవార్త:**



వెలుగోడు పట్టణ ంలోని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి స్వచ్ఛాంధ్రకు బాటలు వేద్దామని వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్ పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయితీ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శాలువలు కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వాలు భవిష్యత్తు తరాలుకు అరోగ్యకరమైన వాతావరణ ఇవ్వడానికి ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందన్నారు.. కాని సమాజంలో దుకాణాలలో, ఇతర వ్యాపార కేంద్రాలలో రోజురోజుకు ప్లాస్టిక్ అధికంగా వాడడంతో కాలుష్య ఎక్కువ తయారే వాతావరణ సమతౌల్యం లోపిస్తుందన్నారు.. కావున ప్రతిఒక్కరు వాటి వాడకాన్ని నిర్మూలించాలన్నారు. ఈఓఅర్డీ మురారి, వెలుగోడుపంచాయితీ కార్యదర్శి నరేంద్ర, సిబ్బంది కావ్యరెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వర్షం కోసం మల్లెపల్లి గ్రామరైతుల పాదయాత్ర

– గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన రైతులు..

**వెల్దుర్తి, జూలై19, ప్రభాతవార్త:**



మండలంలోని మల్లెపలి గ్రామం నుంచి గ్రామపెద్దలు, రైతులు, గ్రామస్తులు శనివారం వర్షం కోసం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి భజనచేస్తూ గ్రామ గ్రామాన అన్ని ఆలయాల్లో పూజలు చేసేందుకు కాలినడకన పాదయాత్ర చేస్తూ బయలుదేరారు. లద్దగిరి గ్రామంలోని శివాలయంలో, టి.గోకులపాడులో, నార్లాపురం, వెంకటాపురం, వెల్దుర్తి సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన ఉన్న తిక్కనరసింహాస్వామి ఆలయంలో, వెల్దుర్తిలోని పశులోని దేవాలయం, శ్రీరాముల వారి దేవాలయంలో పూజల అనంతరం బ్రహ్మగుండం పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. బ్రహ్మేశ్వరసా ్వమిని దర్శించుకొని పూజలు చేసి అన్నదానం ఏర్పాటుచేశారు. అనంతరం సుబ్బయ్యతాత ఆలయం మీదుగా బొమ్మిరెడ్డిపల్లిలోని శివాలయం, పామయ్యతాత, అల్లుగుండు గ్రామానికి చేరుకున్నారు. ఆ ఆలయాల్లో పూజలు చేశాక తిరిగి మల్లెపల్లికి చేరుకున్నారు. వర్షం కోసం ఈ పూజలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా మల్లెపల్లిలోని శివాలయంలో సోమవారం స్వామి వారికి అభిషేకం నిర్వహిస్తున్నామన్నారు.

## జలహారతి పట్టిన సాగు నీటి సంఘాల అధ్యక్షులు

**కోడుమూరు, జులై 19, ప్రభాతవార్త :**



తుంగభద్ర దిగువ కాలువ ద్వారా ఖరీఫ్ సీజన్‌కు శనివారం కోడుమూరు సబ్‌డివిజన్ పరిధిలోని 4/7కు సాగు నీరు రావడంతో సాగు నీటి సంఘాల అధ్యక్షులు చంద్రశేఖర్, పులకుర్తి వెంకటేశ్వర్లు, అల్లినగరం మేకల శంకర్, గూడూరు నాయుడులు జలహారతి పట్టారు. ఈ సందర్భంగా వారు ఈ ఏడాది సాగు చేసుకునే రైతులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నీటి పారుదల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు తుంగభద్ర దిగువ కాలువ డి.ఇ సుబ్బరాయుడు, జె.ఇలు దుర్గాభవాన్ని, సూర్యప్రకాష్, లక్ష్మన్న, వర్ ్కఇన్‌స్పెక్టర్లు ఎస్.మాదన్న, బి.శ్రీనివాసులు, లస్కర్లు నాగరాజు, బజార్‌రెడ్డి, తిమ్మారెడ్డి, లక్ష్మమ్మ, లక్ష్మీదేవి, మాభాష, హనుమంతు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలు మోటారు బైకు నడుపడము చాలా ప్రమాదము నేరం

**కోవెలకుంట్ల, జూలై 19, ప్రభాతవార్త :**



చిన్న పిల్లలు మోటారు బైకులు పడుపడము చాలా ప్రమాదమని అలాగే చట్ట రీత్య నేరమని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. జిల్లా యస్, అదిరాజ్‌రానాసింగ్, డియస్‌పి వినోద్, సిఐ హనముంతు నాయక్ అదేశాల మేరకు శనివారము స్థానిక ప్రగతిపబ్లిక్ స్కూలు నందు పిల్లలకు శక్తియాప్‌పైఅవగాహణ కార్యక్రమము యస్ఐ మల్లికార్జునరెడ్డి నిర్వహించారు. ఈసందర్భముగా మాట్లాడుతూ చిన్న పిల్లలు మోటారు బైకులు నడుపరాదని అలా చేస్తే నేరమని చెప్పారు. అలా నడుపడముతో ప్రమాదాలు బారీన పడతారని చెప్పారు. అలాగే పెద్దలు కూడా హెల్మెట్ ఖచ్చితంగా దరించాలని చెప్పారు. అలాగే ఏదైన జరిగితే దయల్ 112కు పోన్ చేయలని అలాగే ఏదైన సైబర్ నేరము జరిగితే 1930కి సమాచారము ఇవ్వాలని చెప్పారు. చాలా చోట్ల చిన్నారులపై అగాయిత్యాలు జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు పంపిణి

– మండలానికి 240 మెట్రిక్ టన్నుల యూరియా, 75మెట్రిక్ టన్నుల డీఏపీ

**వెలుగోడు, జూలై19, ప్రభాతవార్త :**



మండలంలోని అయా గ్రామాల రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా, డీఏపీ పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాధికారి పవన్ కుమార్ శనివారం తెలిపారు. ఈర్నపాడులోని రైతు సేవా కేంద్రం యందు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బండిఅత్మకూరు మండలానికి 240 మెట్రిక్ టన్నుల యూరియా, 75మెట్రిక టన్నుల డీఏపీ మండలంలోని అయా రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉందన్నారు. రైతులకు యూరియా, డీఏపీ కావాల్సిన వారు పట్టాదారు పాస్‌బుక్ మరియు అధార్ కార్డు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వసుంధర, నాగార్జునరెడ్డి, చైన్నారెడ్డి, బండి శ్రీను, ప్రతాపరెడ్డి, నాగేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాలలో ఎరువులు

**వెలుగోడు, జూలై19 ,ప్రభాతవార్త :**



వెలుగోడు మండలంలోని అయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి స్వాతి శనివారం తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ మండలానికి 36 టన్నుల డీఏపీ, 96 టన్నుల యూరియా వచ్చిందన్నారు. సోమవారం నుంచి అయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు భూపరీక్షల అనుగుణంగా తగిన మోతాలో ఎరువులను వాడి అధిక దిగుబడులు పొందాలన్నారు.

## లారీ డీ యువకుడు మృతి

**కోవెలకుంట్ల, జూలై 19,ప్రభాతవార్త :**



కోవెలకుంట్ల పట్టణంలోని పంచాయతీ సర్కిల్ వద్ద లారీ డీ కొడ్డముతో దరణీ(22) అనే యువకుడు మృతి చెందినట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు పట్టణానికి చెందిన దరణీ అనే యువకుడు వందేమార్టు అనే షాపులో పని చేస్తు జీవనము సాగిస్తున్నారు. అందులో బాగంగా షాపుకు వెళ్లుతూ రోడ్డు దాటుతుండగా వేగంగా లారీ వచ్చి డీకొట్టడముతో దరణీ అక్కడిక్కడే మృతి చెందినట్లు యస్ఐ చెప్పారు కేసు నమోదు చేసుకుని లారీని సీజ్ చేశామని చెప్పారు. అదే సమయంలో రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి స్వచ్ఛంద్రా, స్వర్ణాంధ్ర కార్యక్రములో పాల్గొనడానాకి రావడముతో సంఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## పశువులకు ముద్దచర్మవ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

**కొత్తపల్లె, జూలై 19, ప్రభాతవార్తః**



రైతులు తమ పశువులకు ముద్దచర్మ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైదా ్యధికారి డాక్టర్ కె ఆశోక్ కుమార్ రైతులకు సూచించారు. ఆయన శనివారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామ రైతు సేవా కే ంద్రం నందు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువులు అనారోగ్యానికి గురైతే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు, జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయనకోరారు. ఎదరుపాడు పశువైద్యసహాయకులు సి బాలు, రైతులు తదితరులున్నారు.

## పీ-4 కార్యక్రమం పేదల భవితకు బంగారు బాట

– తహశీల్దార్ మల్లిఖార్జునరావు

**రుద్రవరం, జూలై 19, ప్రభాతవార్తః**



పీ–4 కార్యక్రమం పేద ప్రజలకు బంగారు బాట అని తహశీల్దార్ మల్లిఖార్జునరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆలమూరు గ్రామ పంచాయితీలో మార్గదర్శి బంగారు కుటుంబాల కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో 50 బంగారు కుటుంబాలు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో మార్గదర్శకులు 7మందిని నియమించడం జరిగిందన్నారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. ఇంకా ఏవరైనా బంగారు కుటుంబంలో చేరడానికి అర్హులై ఉంటే వారిని చేర్పించాలని ఆయన సూచించారు. గ్రామ సభలో సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. పంచాయితీ సెక్రెటరీ జి పాములేటి, ఎంపీటిసి దూదేకుల మీరాంబి, టిడిపి నాయకులు పత్తి లక్ష్మీనారాయణ, పత్తి బ్రహ్మయ్య, పత్తి బాచుపల్లి వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న కారు - వ్యక్తికి తీవ్ర రక్తగాయాలు

**రుద్రవరం, జూలై 19, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలో బైకును ఇన్నావో కారు ఢీకొట్టిన సంఘటన శనివార సాయంత్రం చోటచేసుకుందని ఎస్ ఐ తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే హరినగరం గ్రామానికి చెందిన చేవూరి వీరనాగయ్య తన బైకుపై నర్సాపురం వైపు వెళ్తుండగా గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన బీమవరపు వెంకటేశ్వర్‌రావు ఏపీ39డబ్ల్యుడి2772 ఇన్నోవా కారులో అహోబిలం వెళ్తు వీర నాగయ్య బైకు ఢీకొట్టగా అతుడు తీవ్రంగా గాయపడ్డారని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. గాయపడిన వీరనాగయ్య ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్న ్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సుపరిపాలన టిడిపికే సాధ్యం

**తుగ్గలి, జూలై 19, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో సుపరిపాలన అంధించగలిగేది టిడిపి ఒక్కటేనని పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు అన్నారు. శనివారం మండల పరిదిలోని జొన్నగిరిగ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పేదల సంక్షేమమేకూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం కింద ఇంటో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లి ఖాతాలో డబ్బులు వేయడం జరిగిందని, ఉచితంగా మూడుఏ గ్యాస్ సిలెండర్లు, పెంచిన పించన్లను 1వ తేదీనే అంధిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేషు, మాజీ ఎంపిపి గురుస్వామి, మిద్దె రవి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, మిద్దె వెంకటేష్, మల్లీ, లక్ష్మణ్‌స్వామి, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి, మనోహార్‌చౌదరి, సోసైటి అధ్యక్షుడు అప్పవేణు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాభాష, ఎద్దులదొడ్డి శ్రీనువాసు, సోమశేఖర్, రాజు, బొగ్గుల సుధాకర్, తిరుపాల్, బలరాముడు, అంజి, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నివారించండి పర్యావరణాన్ని కాపాడండి

**తుగ్గలి, జూలై 19, ప్రభాతవార్త:**



ప్లాస్టిక్‌ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అని బొందిమడుగుల పంచాయితీ సెక్రటరీ శ్రీనువాసులు అన్నారు. శనివారం గ్రామంలో సర్పంచ్ చౌడప్ప ఆధ్వర్యంలో స్వచ్ఛతహి దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్‌పై పరిసరాల పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహాన కల్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కిరాణం, హోటళ్ళళలో ప్లాస్టిక్ నివారిద్దామని వాటిని వాడడం వలన జరిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది, మారెళ్ళ సోసైటి డైరెక్టర్ రాంపల్లి శ్రీనువాసులు, గ్రామస్తులు ప్రతాప్ యాదవ్, వీరేంద్ర, వెంకటేష్, రాజేష్, ఈరన్న పాల్గొన్నారు.

## పొన్నకల్లులో సుపరిపాలనలో తొలి అడుగు

**గూడూరు, జులై 19, ప్రభాతవార్త :** గూడూరు మండలం పొన్నకల్లు గ్రామంలో శనివారం టీడీపీ కన్వీనర్ జె.వీరేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనల్లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను టీడీపీ శ్రేణులు గ్రామంలోని ప్రజలకు ఇంటింటికి వెళ్లి అందించారు. అంతే గాక కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టీడీపీ నాయకులు వీరేష్ ప్రజలకు వివరించారు. జిల్లా కెడిసిసి అధ్యక్షులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇంటింటికి టీడీపీ కార్యక్రమాలను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జులు పాల్గొన్నారు.

## పత్తికొండ జీరో వ్యాపారులపై అధికారుల తనిఖీలు

**పత్తికొండ, జూలై 19, ప్రభాతవార్త:**



పత్తికొండ పట్టణంలో జీరో వ్యాపారం చేసే దుకాణాలపై శనివారం అధికారులు తనిఖీలు చేశారు. వాణిజ్య వ్యాపారాలు, జీరో బిజినెస్ చేస్తూ కన్జూమర్ మోసాలకు పాల్పడుతు ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు(జిఎస్టీ) చెల్లించకుండా జీరో వ్యాపారం లక్షల్లో చేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని విజిలెన్స్ ఇన్‌కం టాక్స్, సేల్‌ట్యాక్స్, ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు, తూనికల కొలతల అధికారుల అకస్మికంగా దాడులు చేశారు. విషయం తెలిసిన వెంటనే పట్టణంలో జీరో వ్యాపారం చేస్తే వారు దుకాణాలను మూసివేసి పరారయ్యారు. అధికారులు వచ్చారని మూసి వేసిన దుకాణాలపై వరుసదాడులు చేసి పట్టకోవాలని అప్పుడే అధికారులపై నమ్మకం పెరుగుతందని, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని పలువురు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయితీగా తీర్చిదిద్దుతాం

**చాగలమర్రి, జూలై 19, ప్రభాతవార్తః**



మేజర్ గ్రామ పంచాయితీని ప్లాస్టిక్ రహితపంచాయితీగా తీర్చిదిద్దుతామని మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ తులశమ్మ తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య, ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ ఆద ్వర్యంలో జూలై మాసపు తీన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ సెంటర్ వద్ద స్వరా ్ణంధ్ర స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో దుకాణాదారులకు, వ్యాపారులకు ప్లాస్టిక్ నిషేదంపై నోటీసులు ఇవ్వడం జరిగిందని ఎంపీడిఓ తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఎంపీడిఓ తాహిర్ ఉశేన్, ఏఈ కొండారెడ్డి, ఈవో తారకేశ్వరీ, ఏపీఎం నాగమ్మ, మండల కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్, విఆర్వో బాబయ్య, పంచాయితీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నీచమైన వ్యాఖ్యాలు చేసిన ఎమ్మేల్యేపై చర్యలు తీసుకోవాలి

**తుగ్గలి, జూలై 19, ప్రభావార్త:**



మాజీ మంత్రి ఆర్కే రోజాపై నీచమైన అనుచిత వ్యాఖ్యాలు చేసిన నగరి ఎమ్మేల్యే భాను ప్రకాష్‌రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా ఎగ్జికక్యూటిఇవ్ మెంబర్ జొన్నగిరి సుంకప్ప డిమాండ్ చేశారు. శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రశ్నించినందుకు నగరి మాజీ మంత్రి ఆర్కే రోజాపై నీచంగా మాట్లాడడం సరికాదని, మహిళలను అవమాన పరచడం అధికార టిడిపి నేతలకు పరిపాటిగా మారిందన్నారు. పోలీసులు వెంటనే ఎమ్మేల్యే భానుప్రకాష్‌రెడ్డిపై కేసులు నమోదు అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పెంచిన విధ్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

**నందికొట్కూరు, జూలై 19, ప్రభాతవార్త:**




రాష్ట్రంలో ప్రజలపై మోపిన విధ్యుత్ చార్జీల భారాన్ని తగ్గించపోతే ఆంధోళనలు చేపడుతామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు తెలిపారు. శనివారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు 2024–25 మధ్య కాలంలో వినియోగదారుల పైన వేసిన రూ.2787 కోట్ల భారాన్ని తగ్గించాలన్నారు. ఆదానీ కంపెనీతో జరిగిన సఖీ ఒప్పందాలను రద్దు చేయాలి, ప్రభుత్వ వాగ్దానం చేసినట్లుగా విధ్యుత్ చార్జీలు తగ్గించాలి, ప్రమాదకర విధ్యుత్ సంస్కరణలు, చట్టసవరణలను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు భారంగా మారనున్న స్మార్ట్ మీటర్లను బిగించడానికి వ్యవతిరేకిస్తూ మేము అధికారంలోకి వస్తే వెంటనే రద్దు చేస్తామని చంద్రబాబు ఆనాడు వాగ్దానం చేశారని కావున వెంటనే రద్దు చేయాలని డిమాండ చేశారు. టి.గోపాలకృష్ణ, ఎం.కరుణ, ఉస్మాన్‌బాష, హుస్సేన్, కె.ఈశ్వరమ్మ, మద్దమ్మ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కొత్తపల్లె. జూలై 19, ప్రభాతవార్తః**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రమఠం వైద్యాధికారి జబ్బిర్ తెలిపారు. ఆయన శనివారం ఎర్రమఠం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఉన ్న జానాల గూడెం, బలపాల తిప్ప, చెంచుగూడెంలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని గిరిజనులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చెంచుగూడెంలలో ఉన్న చెంచు గిరిజనులు ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని రెండు వారాల నుండి జ్వరం దగ్గు జలుబు ఉన్నట్లయితే వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యపరీక్షలు చేయించు కోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీహెచ్ఓ రాఘవేంద్ర, ఎంఎల్‌హెచ్‌పి పి రాజేష్, ఎఎన్ఎం శాంతమ్మ, నిర్మల, జయమణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సమాచారమే లేని సమాచార బోర్డు

**నంద్యాల టెక్కె, 19 జూలై, ప్రభాతవార్త:**



ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేసి అందులో అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు ఉంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాని నంద్యాల మండల విద్యాశాఖాధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు బోర్డులో మాత్రం అధికారులకు సంబంధించిన ఎలాంటి సమాచారం నమోదు చేయకుండా కేవలం బోర్డును మాత్రమే ఏరా ్పటు చేశారు. అంతేకాక బోర్డు ఏర్పాటు చేసిన ప్రాంతంలో బోర్డు కనపడకుండా పాత ఇనుము కిటికి దాని మీద ఉంచడంతో పాటు జాతీయ జెండాను ఎగురవేసే కర్రను అడ్డంగా ఉంచారు. విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎలాంటి సమాచారం లేని బోర్డును ఏర్పాటు చేశారంటే ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

## రాయితీలకు ప్రామాణం ఈ పంట నమోదు-ఏఓ పవన్

**వెలుగోడు, జూలై19, ప్రభాతవార్త**



రైతులకు ప్రభుత్వం నుంచి రాయితీల రావాలంటే పంట నమోద ప్రామాణికమని మండల వ్యవసాధికారి పవన్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని భోజనం గ్రామంలోని పంట నమోదు కార్యక్రమాన్ని అయన పరిశీలించారు. అయన మాట్లాడుతూ 2025 సంవత్సర ఖరీఫ్ సాగు చేస్తున్న రైతులు తప్పకుండా పంట నమోదు చేయించుకోవాలని అయన రైతులకు సూచించారు. తద్వారా ప్రభుత్వ రాయితీలకు అర్హులౌతారన్నారు. రైతులు విత్తన శుద్ధి చేసుకుంటే నేలద్వారా వ్యాపించే తెగులను అరికట్టవచ్చున్నారు. వరి పంట సాగులో సూడోమోనస్, బయోఫస్టిసైడ్ పిచికారి చేయడం వలన నెల రోజుల నుంచి సంక్రమించే తెగుళ్ల 20 నుంచి 30 రోజుల పాటు తగ్గించుకోవచ్చని తెలిపారు. వరి నార కోసలు తుంచి నాటడం వలన కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చున్నారు. సిబ్బంది రామకృష్ణ, అంజలి, రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందాం.. అందరు సహకరించండి : మంత్రి ఫరూక్

**: ప్లాస్టిక్ వాడకటము వల్ల ఎన్నో అనర్థాలు**

**నంద్యాల, జూలై 19,ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లాను ప్లాస్టిక్ రహాత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర న్యాయ, ముస్లీం,మైనార్టిసంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పిలుపు నిచ్చారు. శనివారము స్వర్ణాంధ్ర సచ్ఛంద్రా కార్యక్రమంలో బాగంగా నంద్యాల పట్టణంలోని మున్సుపల్ కార్యాలయ సమీపములో స్వచ్ఛత ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంలో కలెక్టరు రాజకుమారితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ అదికారులు ప్రజాప్రతినిదులు స్వర్ణాంధ్రా, స్వచ్ఛంద్రా కార్యక్రమముపై ప్రజలకు పూర్తి అవగాహణ కల్పించాలన్నారు. నంద్యాల మున్సుపల్‌లో దాదాపు 700మంది సిబ్బంది పని చేస్తున్నారని వీరందరూ సమన్వయంతో పట్టణంలో పారిశుద్య కార్మికులు విరివిరిగా చేపట్టాలన్నారు. మున్సుపల్ అదికారులు అక్రమ కట్టడాలపై దృష్టిపెట్టి నివారించాలన్నారు. బ్రాందీ షాపులు హోటల్స్ దగ్గర డిస్పోజబుల్ గ్లాసులువేసి అప్రాంతాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని వీటిపై పోలీసులు మున్సుపల్ యంత్రాంగం దృష్టి పెట్టి తగు చర్యలుతీసుకోవాలన్నారు. పట్టణంలోమొక్కలు పెంచి పచ్చదనాన్ని



పెంపొందిండచముతో పాటు డ్రైనేజి కాలువులు రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్లపైన ట్రాపిక్‌కు అంతరాయం కలిగిస్తూ తోపుడుబండ్లపై కల్లి పోయినతినుబండారాలు విక్రకస్తుంటారని వీటిపై పుడ్ ఇన్స్పెక్టర్లు మున్సుపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రాబాబునాయుడు పి4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలన కు విశేష కృషి చేస్తున్నారని పట్టణంలోని ధనవంతులందరూ ముందుకు వచ్చిఈ కార్యక్రమాన్ని విజయవంతము చేయాలన్నారు. నంద్యాల జిల్లాలో ఎన్నో వనరులు ఉన్నాయని ప్రభుత్వం చేసే అబివృద్ధి కార్యక్రమాలన్ని ప్రజలకు తెలియజేసి వారికి అవగాహణ కల్పించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచుకుని శుభ్రంతపాటించాలన్నారు. కలెక్టరు మాట్లాడుతూ ఏడాది మొదటి నెల జనవరి నుండి స్వర్ణాంధ్రా, స్వచ్ఛంద్రా కార్యక్రమాలు నిర్వహించడము జరుగుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరూ ఇందులో బాగస్వాములై మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలన్నారు.

# ప్రజలకు తోడుగా.. వైఎస్సార్‌సీపీ

**- బాబు మోసాలు ఇంటింటికి తీసుకెళ్లాలి**

**కొత్తపల్లె. జూలై 19, ప్రభాతవార్తః** ప్రజలకు అబద్దాల హామిలిచ్చి అధికారంలోకి వచ్చాక బాబుచేసిన మోసాలు ఇంటింటికి తీసుకెళ్లాలని నందికోట్కూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దారా సుదీర్ అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలోని మాజీ ఎంపీటిసి శ్రీనివాసరెడ్డి నివాసం నందు వైసీపీ మండల కన్వీనర్ కె సుధాకర్‌రెడ్డి అద్యక్షతన బాబు ష్యూరిటి మోసం గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయాల్లోకి రావడమే మోసం చేసి వచ్చారని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పాత పథకాలనే కాపీకొట్టి వాటిని అమలుచేయలేదని విమర్శించారు. ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త, నాయకులు, ప్రజా ప్రతినిధులు బాబు ష్యూరిటి మోసం గ్యారెంటి మ్యానిఫెస్టోను ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. సూపర్ సిక్స్ హామిలను గాలికి వదిలేశారని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు సూపరిపాలన పేరిట ఇంటింటికి వచ్చినప్పుడు అమలుకాని పథకాల గురించి నిలదీయాలని పిలుపునిచ్చారు. వైసీపీ పార్టీకి కొత్తపల్లె మండలం కంచుకోట అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు సోముల సుధాకర్‌రెడ్డి, కో అప్సన్ మెంబర్ మహమ్మద్ గౌస్, ఎంపిటిసి బాలరాజు, సర్పంచ్ బాల యల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, క్రిస్టియన్ మైనార్టీ మండల అధ్యక్షులు పరుశురాముడు, మాజీ నాగంపల్లి సొసైటి చైర మ్న్ రామసుబ్బారెడ్డి, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ యల్లయ్య, యూత్ విభాగం అధ్యక్షులు లింగారెడ్డి, వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, స్వామిరెడ్డి, శ్రీనివాసులు యాదవ్, రమేష్, అయ్యపురెడ్డి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం.

**: ఆదోని మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి**



**ఆదోని జులై 19 ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలో 21 వార్డ్, శివ శంకర్ నగర్, మాత్మ గాంధీ నగర్ లో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటికి టీడీపీ" కార్యక్రమంలో నియోజకవర్గ ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయం తెలుసుకొని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఈరోజుకి ఆదోని నియోజవర్గంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 50,000 ఇండ్లు పూర్తి చేసుకున్న, మరియు జిల్లాలో నెంబర్ అనగా నిలిచినందున చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు ప్రతి వార్డులో ప్రతి గ్రామంలో నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి ఆ సమస్యలు పరిస్కారం దిశగా మార్గం చూపుతున్న నాయకులకు కార్యకర్తలు ప్రతి రోజు నాలుగు గంటలకు సమయం ప్రజా సమస్యల కొరకు కేటాయించి ముందుకి తీసుకుపోయినారని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జి శంకర్, గుడిసె శ్రీరాములు, రంగన్న, నీలకంటప్ప, రంగస్వామి నాయుడు, రామస్వామి,తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, అంజి, అయ్యన్న, షణ్ముఖ, సుబ్బు, వెంకన్న, శ్రీనివాస్ ఆచారి, మల్లికార్జున, శ్రీనివాస్ చౌదరి, బాబు నాయుడు, చాంద్ భాషా, సీనా, నాగరాజు, పాల్గొనడం జరిగింది

# వాహనదారులు నిబంధనలు పాటించాలి.



**ఆదోని జులై 19 ప్రభాతవార్త :** వాహనాలు నడిపే వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు అన్నారు శనివారం కర్నూలు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఆదోని డి.ఎస్.పి పర్యవేక్షణలో శ్రీనివాస భవన్ వెనుక ఉన్న ప్రభాకర్ టాకీస్ ముందర "రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ" పై అవగాహన కార్యక్రమం నిర్వహించటమైనది. ఈ కార్యక్రమం నందు వాహనదారులు వాహనాన్ని నడిపేటప్పుడు కలిగి ఉండవలసిన రికార్డ్స్ మరియు పాటించవలసిన నియమ నిబంధనలు, ఇటీవల కొత్తగా పెరిగిన జరిమానాల గురించి వివరించడమైనది. అలాగే కచ్చితంగా వాహనాన్ని నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్, హెల్మెట్, మరియు ఫోర్ వీలర్ అయితే సీటు బెల్టు కలిగి ఉండాలని అందరికీ తెలియజేయడమైనది.

# ఆర్థిక సహాయం అందించాలని వినతి



**కోడుమూరు,జులై 19, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో దిన కూలితో బతుకు ఈడుస్తున్న పేద కుటుంబానికి చెందిన బోయ తిరుమలేష్ ఇటీవల హఠార్మణం చెందాడు. దీంతో ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తిరేమలేష్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఉన్నపెద్ద దిక్కు ల్లేకుండా పోవడంతో ఆ కుటుంబం ఆనాధగా మారింది. ఆకాల మరణంతో మృతి చెందిన తిరుమలేష్‌కు భార్య జ్యోతి,ఇద్దరు పిల్లలున్నారు. నేడు ఆ కుటుంబానికి ఏ దిక్కుల్లేకుండా పోవడంతో బతుకు భారమైంది. ఈ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంను అందించి ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ కోడుమూరు టీడీపీ నాయకులు బలరామ్ కోడుమూరు టీడీపీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి విన్నవించారు. అంతే గాక కోడుమూరు పట్టణంలో రోజు రోజుకి పెరిగి పోతున్న ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటిపై కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి కోడుమూరులో రోడ్డు వెడల్పు నిర్మాణాలను చేపట్టాలని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని,తక్షణమే ప్రభుత్వ సహాయం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానన్నారు. అదే విధంగా కోడుమూరులో నెలకొన్న ఇరుకు రోడ్లపై కూడా తాను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని ఎమ్మెల్యే హామిచ్చారు.

# చంద్రబాబు హామీలకు లేదు ష్యూరిటీ.. మోసాలే గ్యారెంటీ..!

**- కూటమి ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలి..**

**- సూపర్ సిక్స్ పథకాలు అట్టర్‌ఫ్లాప్..**

**- కోసిగిలో విస్తృతస్థాయి సమావేశంలో ప్రదీప్‌రెడ్డి..**





**కోసిగి, జూలై 19, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మొత్తం మోసాల మయమని, బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి వైకాపా కార్యకర్తలకు పిలుపునిచ్చారు..శనివారం కోసిగిలోనిసిద్ధారుడా మఠం ఆవరణంలో వైకాపా మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన వైసిపి మండల విస ృతస్థాయి సమావేశం నిర్వహించారు..మండల స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీగా కార్యకర్తలు తరలి వచ్చారు.. ముందుగా పలువురు వక్తలు ప్రసంగించారు.. అనంతరం వై.ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎని ్నకల ముందు ఇచ్చిన హామీలన్నీ ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, వీటిని గురించివైకాపా నాయకులు ప్రజలకు వివరించాలన్నారు.. కూటమి పాలనతో ప్రజలందరూ విసిగిపోయారని జగన్ సంక్షేమ పాలనను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారన్నారు.. రాబోయే కాలంలో ప్రజా వ్యతిరేక కూటమి పాలనను ప్రజలు తిరస్కరిస్తారన్నారు.. కూటమి పాలన బాబు షూరిటీ..మోసం గ్యారెంటీగా మారిందని ఎద్దేవా చేసారు.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలో ్లకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు..ఇచ్చిన అనేక హామీలు అమలు చేయకపోయినా కనీసం సూపర్‌సిక్స్ పథకాలనైనా సకాలంలో అమలు చేయకపోవడం, పింఛన్ ్లు, విద్యుత్, తల్లికివందనం తదితరఅంశాలను ప్రజల వద్ద ప్రస్తావించాలన్నారు.. వైసీపీ ప్రభుత్వం హయాంలో పార్టీలకతీతంగా నవరతా ్నలుతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసామని గుర్తు చేసారు.. చంద్రబాబుకు ప్రజలను మోసం చేయడం వెన ్నతో పెట్టిన విద్య అని, అందుకే ప్రజలకు వారి మోసాలను తెలియజేయడానికే బాబు ష్యూరీటీ -మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు..ముఖ్యంగా ఏడాది కాలంగా ప్రజలకు చేసిందేమిలేకపోయినా సుపరిపాలన, తొలి అడుగు అంటూ ప్రజలను మరోసారి ఏమార్చే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు..ఇక ప్రజల వద్దకునేరుగా వెళ్లి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి చంద్రబాబు డొల్లతనాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు.. తల్లికి వందనం పేరుతో అమ్మలకు మోసం చేసిఒక సంవత్సర కాలం పాటు వృధా చేయడం జరిగిందన్నారు..తన పార్టీ కండువతో స్థానిక ఎని ్నకల్లో గెలుపొంది, పదవి ఉండగానే పార్టీ మారడం సరికాదని, గెలిచే సమయంలో పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి గెలిపిస్తే.. నేడు కూటమిపార్టీలోకి మారడం ఏమిటని ప్రశ్నించారు..తన పార్టీ ఉద్యమాలతో వచ్చిందని కానీ చంద్రబాబు పార్టీ వెన్నుపోటుతో వచ్చిన పార్టీ కాబట్టే ఆయనకు అన్ని వెన్నుపోటు బుద్దులే ఉన్నాయని విమర్శించారు..వైకాపా నాయకులుపార్టీ కార్యకర్తలు ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వైఫల్యాలను తప్పక వివరించాలని కోరారు..అనంతరం క్యూఆర్ కోడ్‌కు సంబందించిన కరపత్రాన్ని విడుదల చేసారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్, సీనీయర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాజీ ఎంపీపీ భీమక్క, నాడిగేని నాగరాజు, దళవాయి మంగమ్మ, మహాంతేష్ స్వామి, జగదీష్‌స్వామి, బాపురం ఆంజినేయులు, ఎస్సీ అంజి,దొడ్డి నరసన్న, కేసీ.యల్లయ్య, ముకుంద కృష్ణమూర్తి, ఆయా గ్రామాల వైకాపా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ, మండల వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ




**పత్తికొండ,జూలై 19,ప్రభాతవార్త:** పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, టిడిపి నియోజకవర్గం అబ్జర్వర్ ఆదినారాయణ పాల్గొని కర్నూలు రోడ్డు నుండి నాలుగు స్థంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు ప్రధాన రహదారిపై ఉన్న హోటళ్ళు, చిరువ్యాపారులు,ప్లాస్టిక్ కవరు , పేపర్లు, కవర్లు వాడవద్దని, సంచులు వాడాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు పత్తికొండ పట్టణంలోని అపరిశుభ్రత ప్రదేశాలను గుర్తించి, చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి ట్యాంకుల వద్ద క్లోరినేషన్, మురుగు కాల్వాలు శుభ్రం చేయాలని ఆయన సూచించారు. అఆగే అధికారులు ప్రభుత్వ కార్యాలయాలను కూడ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్లాస్టిక్ రహిత పత్తికొండను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రజలు సహాకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఆగస్టులో మరో కొత్త పథకానికి ప్రభుత్వం శ్రీకారం

**- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వైకుంఠం జ్యోతి**



**ఆలూరు, జూలై19, ప్రభాతవార్త;** ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజలకు సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి, పథకాలు అందుతున్నాయా లేదానని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ఇప్పటికే తల్లికి వందనం, పింఛన్ల పెంపుతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వచ్చే నాలుగేళ్లలో ఆలూరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి కష్టాలు తీరనున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు హయాంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తమదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆలూరు సర్పంచ్, కిషోర్, పెద్దహోతూరు సర్పంచ్ వి.సి.వీరేష్, బూత్ ఇన్‌చార్జిలు వీరేష్, సోముశంకర్, జైప్రకాష్, టీడీపీ సీనియర్ నాయకులు, వైకుంఠం యూత్ నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

**బనగానపల్లె. జూలై 19, ప్రభాతవార్తః** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణా ంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలితా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలితా మాట్లాడుతూ పరా ్యవరణాన్ని రక్షించాలంటే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి విద్యార్థులు సామాజిక బాధ్యతతో నడుచుకొని మార్పుదిశగా ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, ప్లాస్టిక్ రహిత బనగానపల్లె మారా ్చలని ఆమె తెలిపారు. స్వచ్ఛభారత్ కళాశాల సమన్వయకర ్త శ్రీమతి కౌసల్యదేవి మాట్లాడుతూ ప్లాస్టిక్ మన పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది. ఇది నేల, నీటి, గాలిని మురికిచేస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలను శాశ్వతంగా పరిసరాలోల ఉండి జీవులు మరియు మనుష్యలకు తీవ్ర ముప్పుగా మారుతుందని ఆమె తెలిపారు. అలాగే అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా ప్రతి ఒక్కరు సొంత నివాస ప్రాంతాలో ్ల కూడ పరిశుభ్రత పాటించాలని ఆమె తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడం ద్వారా స్వచ ్ఛ బనగానపల్లె సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కళాశాల అవరణలో ప్లాస్టిక్ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. డాక్టర్ జె సుధాకర్‌రెడ్డి, డా.ఎస్ మహమ్మద్ గౌస్, డాక్టర్ బడే సాహెబ్, నీతమ్మ, ఉమా మహేశ్వరరెడ్డి, డాక్టర్ నాగరాజారెడ్డి, రామన్న, రవికుమార్, చంద్రకళ, ఆంజనేయులు, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతుంది - సూపరింటెండెంట్

**- స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం...**

**వెల్దుర్తి, జులై19, ప్రభాతవార్త** ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతుందని వెల్దుర్తి సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక ్టర్.బాల చంద్రారెడ్డి తెలిపారు.స్థానిక సిహెచ్‌సిలో శనివారం స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన వైద్యులు,వైద్యసిబ్బందితో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి,ఆరోగ్యానికి ఎన్నో నష్టాలు ఉన్నాయన్నారు.ప్లాస్టిక్ కాలుష్యం,భూమి,నీరు,గాలిని కలుషితం చేస్తుందన్నారు.ఇది జీవరాశు మనుగడకు ప్రమాదకరం అవుతుందన్నారు.అలాగే ప్లాస్టిక్ ఆహారంలో కలిసి మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందనా ్నరు.ఆసుపత్రి చుటూ ్ల పరిసరాలను శుభ్రం చేయించారు.అనంతరం వారు ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక ్టర్.బాలచంద్రారెడ్డి,డాక ్టర్లు ఏ.సోమశంకర వరప్రసాద్, భాను,సాహిత్య జయరాం, రాజశేఖర్,



వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-పాతబస్టాండ్‌లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆం ధ్రపై పంచాయతీ అధికారుల ప్రతిజ్ఞ..**

వెల్దుర్తి మేజర్‌గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో గ్రామసచివాలయాల పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది పాతబస్టాండ్‌లోని దుకాణదారు లతో మాట్లాడారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదన్నారు.గ్రామపంచాయతీ ఆటోలు, రిక్షాలు, ట్రాక్టర్లు వచ్చిన సమయంలో వేయాలని అవగాహన కల్పించారు.మీ దుకాణాల చుటూ ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పా ్లస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు.పాతబస్టాండ్‌లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆం ధ్రపై పంచాయతీ అధికారులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఇఓ లక్ష్మీనాథ్, గ్రామసచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని హుండి ఆదాయం రూ.48.61లక్షలు

**- ఈవో శ్రీనివాసరెడ్డి**

**మహానంది, జూలై 19, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు కానుకల ద్వారా సమర్పించి హుండి లెక్కించారు. దేవస్థానికి రూ.48,61,663లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. ప్రధాన ఆలయంలో 50 రోజుల పాటు సమర్పించిన కానుకలను లెక్కించామన్నారు. ఆలయ అన్నప్రసాద హుండి రూ.32.782, గో సంరక్షణ ద్వారా 24,283లు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు అలగే బంగారు 9 గ్రాములు, 90 మిలియన్ల గ్రాముల వెండి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ ఎండోమెంట్ అఫీసర్, మోహన్, ఇన్‌స్పెక్టర్ హరిచం ద్రారెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజేన్సీ వర్కర్లు, తిరుమల బాలాజీ సేవాసమితి, శ్రీరామ సేవా ట్రస్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**కర్నూల్ హాస్పిటల్ జూలై 18 ప్రభాతవార్త** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరిం టెండెంట్ గారి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు "ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం" అనే థీమ్ తో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా ఆసుపత్రి సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు అందులో భాగంగా ఆసుపత్రి ఆవరణలో వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపించుకోవడంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది అని అన్నారు.ఆసుపత్రి ఆవరణలో ఉన్న విజయ పాల డైరీ మరియు క్యాంటీన్ లలో ప్లాస్టిక్ నుండి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దామని అన్నారుఆసుపత్రిలోని అన్ని



విభాగాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.ఆసుపత్రి ఆవరణలోని న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ దగ్గర మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకట రమణ, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, ఇన్చార్జ ఏ ఆర్ ఎం ఓ డా.సునీల్ ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.